# Joint Press Release on the occasion of 7th India-Suriname Joint Commission Meeting

December 02, 2020

## 7వ భారత్-సురినామ్ జాయింట్ కమిషన్ సమావేశం సందర్భంగా ఉమ్మడి పత్రికా ప్రకటన

డిసెంబర్ 02, 2020

1. విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి గౌరవనీయ శ్రీ వి. మురళీధరన్ అలాగే రిపబ్లిక్ ఆఫ్ సురినామ్ విదేశీ వ్యవహారాలు, విదేశీ వ్యాపార మరియు విదేశీ సహకార శాఖ మంత్రి గౌరవనీయ అంబాసడర్ అల్బర్ట్ ఆర్ రామ్దిన్ సహ సారథ్యంలో 7వ భారత్-సురినామ్ జాయింట్ కమిషన్ సమావేశం (జేసీఎం) 2 డిసెంబర్ 2020న వర్చువల్గా జరిగింది. స్నేహపూర్వక భారత్-సురినామ్ సంబంధాల నేపథ్యంలో ఈ చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయి.

2. రాజకీయపరమైన చర్చలను మరింత విస్తృతం చేసుకోవడం, ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించడం, అలాగే ప్రాంతీయ మరియు బహుళపక్ష సహకారంపై అభిప్రాయాలను పంచుకోవడం విషయంలో ఈ యంత్రాంగం ప్రాధాన్యతను ఇరువురు మంత్రులు నొక్కిచెప్పారు.

3. పటిష్టమైన సాంస్కృతిక మరియు చరిత్రాత్మక బంధాలతో ముడిపడి, అనేక రకాల అంశాల్లో అత్యున్నత అవగాహన అలాగే ఏకాభిప్రాయం మరియు స్నేహానికి నిదర్శనంగా నిలుస్తున్న భారత్-సురినామ్ సంబంధాల పట్ల ఇరు పక్షాలు సంతృప్తిని వ్యక్తం చేశాయి. వ్యాపారం మరియు పెట్టుబడుల రంగాల్లో మరింత సహకారాన్ని పెంపొందించుకునే లక్ష్యంతో ద్వైపాక్షిక సంబంధాలను కొత్త పుంతలు తొక్కించేందుకు ఇరువురు మంత్రులు అంగీకరించారు. అలాగే, సృజనాత్మక పరిశ్రమల ఏర్పాటు, ఆరోగ్యం, సాంప్రదాయ ఔషధ విధానం, వ్యవసాయం, మైనింగ్, ఇంధనం, రక్షణ, సంస్కృతి మరియు విద్య, దౌత్యపరమైన సహకారం మరియు అభివృద్ధి భాగస్వామ్యం ఇంకా ప్రజల మధ్య సంబంధాల దిశగా సహకారాన్ని విస్తృతం చేసుకోవడానికి వారు సమ్మతించారు.

4. దక్షిణ-దక్షిణ సహకారం స్ఫూర్తిగా రుణ సదుపాయాలు సహా ప్రోత్సహాకరమైన పరిస్థితుల ద్వారా అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టాల్సిన ప్రాధాన్యతను ఇరువురు మంత్రులు గుర్తించారు.

సురినామ్‌తో భారత్ అభివృద్ధి భాగస్వామ్యం అనేది విద్యుదుత్పత్తి మరియు ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్, సాధారణ సరఫరా మరియు నీటి సరఫరాలతో సహా అనేక రంగాల్లో నెలకొని ఉందని వారు ఉద్ఘాటించారు. సురినామ్ ఇంధన భద్రత, ఇంధన సామర్థ్యం మరియు ఇంధన మిశ్రమాలకు చేదోడుగా నిలిచే లక్ష్యంతో వరుసలో ఉన్న ప్రాజెక్టులను త్వరగా అమలు చేయడంపై వారు దృష్టిసారించారు.

5. ఐక్య రాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ) సంస్కరణలు సహా అంతర్జాతీయ వేదికల్లో పరస్పర సహకారం అందించుకోవడానికి కట్టుబడి ఉన్నట్లు వారు పునరుద్ఘాటించారు.

6. ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తృతం చేసుకోవడం కోసం జాయింట్ కమిషన్ యంత్రాంగం ద్వారా వివిధ అంశాలపై సన్నిహిత కృషిని కొనసాగించాలని మంత్రులు తీర్మానించారు.

7. పరస్పరం అనుకూలమైన తేదీలో తదుపరి జేసీఎం సమావేశాన్ని 2022లో పరమారిబోలో నిర్వహించడానికి అంగీకారం కుదిరింది.

**న్యూఢిల్లీ**
**డిసెంబర్ 02, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.